విశాలాంధ్ర
తిరుపతి జిల్లా
చిత్తూరు జిల్లా
గురువారం 6 జూన్ 2024 8పేజీలు

నేత్రపర్వంగా....

రథోత్సవం

కార్వేటినగరంలో వెలసి ఉన్న శ్రీవేణుగోపాలస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు బుధవారం రథోత్సవం కనుల పండువగా సాగింది. స్వామివారు రుక్మిణీ, సత్యభామ సమేతుడై దివ్య రథంపై విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. తెల్లవారు జామను స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలి వైఖాసన ఆగమోక్తంగా నిత్యకైంకర్యాలను నిర్వహించారు. తోమాల, అర్చన, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర చేపట్టారు. 9గంటలకు రుక్మిణీ. సత్యభామ సమేత శ్రీవేణుగోపాలుడుని పట్టు పీతాంబరాలు, మరకత మాణిక్యాలు, వజ్రవైఢ్యూరాలతో శోభాయమానంగా అలంకరించి రథంపై అధిష్టింప జేశారు. ఆశేష భక్తజనుల గోవిందనామస్మరణల మధ్య స్వామి, అమ్మవార్లు రథంపై నగరవీధుల్లో విహరించారు.

వార్త 2లో

అందరు సహకారంతో

ఓట్ల లెక్కింపు విజయవంతం: కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : జిల్లాలో అందరి సహకారంతో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాం తంగా, శాంతియుతంగా, విజయ వంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికలు ఓట్ల లెక్కింపు ప్రక్రియను సజావుగా శాంతి యుత వాతా వరణంలో నిర్వహించడానికి సహకరించిన అభ్యర్థులకు రాజకీయ పార్టీల ప్రతి నిధులకు అధికారులకు మీడియా వారం దరికీ కృతజ్ఞతలు అని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల షెడ్యూలు విడుదలైనప్పటి నుండి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేంత వరకు జిల్లాకు సంబంధించి చిత్తూరు పార్లమెంటు,7 నియోజక వర్గాల పరిధి పరిధిలో ప్రశాంతంగా పోలింగ్ ప్రక్రియ ను పూర్తి చేసి అదే స్ఫూర్తితో కౌంటింగ్ ప్రక్రియను కూడా విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.

2

ప్రజా దీవెనలతోనే గెలిచా...

– ఇచ్చిన హామీలకు కట్టుబడతా : చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాద్‌రావు

విశాలాంధ్ర -చిత్తూరు : ప్రజల దీవెనలు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు సహకారం, టిడిపి, బిజెపి, జనసేన, నేతలు కార్యకర్తల సమిష్టి కృషి వల్లనే తాను ఎంపీగా విజయం సాధించినట్లు చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాద్ రావు చెప్పారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు కృషి పట్టుదలతో పాటు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సహకారంతో కూటమి భారీ విజయాన్ని సొంతం చేసుకుందని తెలిపారు. ఇది ప్రజా విజయ మన్నారు.చిత్తూరు పార్లమెంటు పరిధిలోని ఏడు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ క్యాడర్ క్షేత్రస్థాయిలో బలంగా ఉంది కాబట్టే.. గెలుపు అవకాశాలు అత్యంత సులువ య్యాయని ఆయన అన్నారు. అదే సమయంలో టిడిపి శ్రేణులతో పాటు బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సమిష్టి కృషితోనే కూటమి గెలుపొందని చెప్పారు.తాను గెలిచిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీలు గుర్తుకొచ్చాయని , ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి చిత్తశుద్ధితో పనిచేసి ప్రజల మన్ననలను పొందుతానని అన్నారు.చిత్తూరు పార్లమెంట్ పరిధిలో ఇప్పటికే చాలా సమస్యలను గుర్తించామనీ.వాటికి పరిష్కార మార్గాలను కూడా చూపుతామన్నారు. అలాగే విద్యా వైద్య రంగాలకు పెద్దపీట వేసి ఆ దిశగా పనిచేస్తా మన్నారు. పరిశ్రమల స్థాపనకు పాటుప డటంతో పాటు, నిరుద్యోగ సమస్యకు చెక్ పెడతా మన్నారు. సహకార రంగానికి ప్రాధాన్యతని స్తానన్నారు. పాల డైరీలకు సంబంధించి అధ్యయనం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ముఖ్యంగా పాడి రైతులను ప్రోత్సహించి, వారి ఉన్నతికి బాటలు వేసినప్పుడే.. పాల డైరీల మనుగడ సాధ్యమన్నారు. పదవుల కోసం ప్రాకులాడాల్సిన అవసరం తనకు లేదని. చంద్రబాబు నాయుడు సారధ్యంలో పనిచేయడం తనకు గర్వంగా ఉందన్నారు. ఆయన ఆదేశిస్తే తాను చేయడానికి వెనకాడ బోనని చెప్పారు. చిత్తూరు పార్లమెంటు సర్వతో ముఖాభివృద్ధే తన ఏకైక లక్ష్యంగా పనిచేస్తానని స్పష్టం చేశారు. తనకు ఇంత భారీ మెజారిటీ కట్టబెట్టిన ప్రజలకు, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలకు, శ్రేయోభిలాషులకు పేరుపేరునా ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు.

నారా లోకేష్‌ను కలిసిన తిరుపతి ఎమ్మెల్యే

విశాలాంధ్ర - తిరుపతి : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ను తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు అమరావతిలో కలిశారు. మంగళగిరి నుంచి భారీ మెజారిటీతో గెలిచిన లోకేష్ ను ఆరణి శ్రీనివాసులు దుశ్యాలువతో సత్కరించారు. తిరుపతి నుంచి ఘన విజయం సాధించిన ఆరణి శ్రీనివాసులును లోకేష్ అభినందించారు. తిరుపతి అభివృద్ధికి అన్ని విధాలా ప్రభుత్వం సహకరిస్తుందని నారా లోకేష్ ఆరణి శ్రీనివాసులు కు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆరణి మధన్, ఆరణి జగన్,టిడిపిరాష్ట్ర అధికార ప్రతినిధి కోడూరు బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఐదేళ్లలో మేనిఫెస్టోలోని అన్ని హామీలను నెరవేరుస్తాం

– ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్

విశాలాంధ్ర - కుప్పం : చంద్రబాబు అఖండ విజయాన్ని కుప్పం తెదేపా శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకొన్నారు.టీడీపీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహానికి భారీగా ర్యాలీగా వెళ్లి పూలమాలలు వేశారు. కుప్పం తిరుపతి గంగమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాన్ని కి ప్రత్యేక పూజలునిర్వహించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి , నివాళులు అర్పించి నినాదాలు చేసారు. ఈ. సందర్బంగా తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ 5 ఏళ్లుగా రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన జగన్ కు ప్రజలు బుద్ధి చెప్పారు అని,అసెంబ్లీలో భువనేశ్వరిని దారుణంగా మాట్లాడి, పకపకా నవ్వుకున్నారు ఇప్పుడు మీరు ఏడుస్తున్నారా జగన్ అని ప్రశ్నించారు. కనుసైగ చేస్తే, ప్రతిపక్ష హోదా కూడా లేకుండా చంద్రబాబును చేస్తానని జగన్ అప్పుడు అన్నారు. ఇప్పుడు ప్రజలు కనుసైగ చేసి, వైసిపికి ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వకుండా పక్కన పెట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి రాష్ట్రాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేస్తాం. కుప్పం నియోజకవర్గంలో అనేక రకాలుగా టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేశారు. కుప్పంలో చంద్రబాబును ఓడిస్తామని చెప్పారు. కుప్పం రేస్కో పై సిబిఐ , సీఐడీ విచారణ చేపడతాం. వెంటనే రెస్కో చేర్మెన్ రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. కుప్పం మున్సిపాలిటీలో జరిగిన అవకతవకల పై విచారణ వేయిస్తాం. తెలుగుదేశం పార్టీ నాయ కులు, కార్యకర్తల పై దాడులకు పాల్పడిన

2

రథోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం: రథంపై విహరించే మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని పురాణాలు చెబుతున్నాయి. దీంతో భక్తులు పెద్ద ఎత్తున విచ్చేసి రథంపై మిరియాలతో కూడిన ఉప్పును చల్లుతూ స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. భజన బృందాలు, కోలాటప్రద ర్శనలు, చెక్కభజనలు, మంగళవా యిద్యాల నడుమ రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు ఆలయ ఆవరణంలో ఉన్న ఊంజల్ మండపానికి చేరు కున్న స్వామి వార్లు ఊంజల్ సేవలో సేద తీరారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి వీక్షించి తన్మ యత్నం చెందారు. -అశ్వవాహనంపై వేణుగోపా లుడు రాజసం రాత్రి స్వామివారు అశ్వవాహనంపై నగరవీధుల్లో విహరించారు. అడుగడుగునా భక్తులు కర్పూర హారతులు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో పార్థసారథి. సూపరింటెండెంట్ సోమశేఖర్, ఆలయాధికారి సురేష్కుమార్, షరాబ్‌బాబు సురేష్, కంకణభట్టర్ నారాయణం దాసరి,వేదపండితులు గోపాలాచారి, తరుణ్కుమార్‌రమేష్ స్వామి , అలంకార భటులు, టీటీడీ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపు విజయవంతం: కలెక్టర్

(మొదటి పేజీ తరువాయి) ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తయిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం లను సీలింగ్ చేసి సెంట్రల్ వేర్ హౌస్‌లో భద్రపరచడం జరుగు తుందన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ లో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి తన అభినందనలు తెలిపారు.ప్రశాంత వాతావరణం లో విజయవంతంగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ కు సహకరించిన కౌంటింగ్ అబ్జర్వర్లకు,జిల్లా ఎస్పీకి, రిటర్నింగ్ అధికారులు, ఇతర అధికారుల సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

హామీలను నెరవేరుస్తాం

(మొదటి పేజీ తరువాయి) వారికి వడ్డీతో సహా చెల్లిస్తాం. ముఖ్యమంత్రి కన్నెర్రజేస్తే చర్యలు ఎలా ఉంటుందో చూస్తారు అని హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల జోలికి వస్తె ఎలా ఉంటుందో చేసి చూపిస్తాం అన్నరు. కుప్పం నియోజకవర్గంలోని అన్ని డిపార్ట్మెంట్ల పై ఎంక్వరి వేస్తాం. కుప్పం రేస్కో ఎండి ప్రభాకర్ వెంటనే రాజీనామా చేసి వెళ్లిపోవాలి అన్నారు. మొదటి 3 నెలల్లోనే అన్నిటికీ సమాధానం చెప్తాం, 5 ఏళ్లలో మేనిఫెస్టోలోని హామీలను నెరవేరుస్తాం. అని అన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం అన్నారు. ఈ కార్యక్రమం లో తెదేపా నేతలు మనోహర్, పి.ఎస్.మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు, డా. సురేష్ బాబు, రాజ్ కుమార్, సాంబశివమ్, టి. బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులందరూ పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

అమరరాజాలో ఘనంగా పర్యావరణ దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర - రేణిగుంట : కార్మికులందరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అమర రాజా యాజమాన్యం కార్మికులకు ప్రపంచ పర్యావరణం పై అవగాహనా కల్పిం చారు. రేణిగుంట మండలం కరకంబాడి అమర రాజా పరిశ్రమలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా అమర రాజా ఎనర్జీ %ఽ% మొబిలిటీ లిమిటెడ్ ఐ. ఎస్.బి.యు. ఆపరేషన్ హెడ్ ఎమ్. శ్రీనివాసరావు , ఎ. ఎస్.బి.యూ. ఆపరేషన్ హెడ్ బి.మునీశ్వర్ నాయుడు , మరియు నాణ్యత హెడ్ సి. మురళి మాట్లాడుతూ ఉద్యోగులందరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని, ఈ ఏడాది పర్యావరణ దినోత్సవం ప్రధాన ఇతివృత్తం "పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణ", రాబోయే తరాలకు స్థిరమైన భవిష్యత్తును నిర్ధారిస్తూ, దెబ్బతిన్న మన పర్యావరణ వ్యవస్థలను పునరుద్ధరించాల్సిన ఆవశ్యకత గురించి తెలిపారు. అనంతరం అమరరాజా గ్రూప్ సంస్థ ప్రాంగణంలో 1550 మొక్కలను నాటే కార్య క్రమంలో సంస్థలో పని చేస్తున్న విభాగాధిపతులందరూ పాల్గొని జయప్రదం చేశారు. పర్యావరణ ప్రతిజ్ఞను చేశారు. ఈ కార్యక్రమంలోరాజాపరిశ్రమయాజమాన్యంసిబ్బంది , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

హేమంత్ కుమార్ రెడ్డి రాజీనామా

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా వి.హేవ ంత్ కుమార్ రెడ్డి బుధవారం రాజీనామా పత్రంను మార్కెట్ కార్యదర్శి సంజీవ కుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా హేమంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ....వ్యక్తిగత కారణం గా రాజీనామా చేసినట్లు తెలిపారు

చెంబెడు గ్రామంలో టిడిపి ,జనసేన సంబర ఉత్సవాలు

విశాలాంధ్ర - పెళ్లకూరు: మండలంలోని చెంబేడు గ్రామంలో ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ విజయం సాధించినందువల్ల టిడిపి, జనసేన పార్టీ నేతలు సంబరాలు చేసుకు ంటూ నెలవల విజయ్శ్రీకి అభినందనలు తెలియజేశారు. సులూరుపేట నియోజ కవర్గం లో మొట్టమొదటిసారిగా మహిళ అధిక మెజారిటీతో గెలవడం ఇది మొదటిసారి ఈ చరిత్ర ఎవరు తిరగరాయలేరని టిడిపి నాయకులు, జనసేన నాయకులు తెలియజేశారు. చెంబేడు గ్రామంలో బాణ సంచనాలు కాల్చి కేక్ కట్ చేయడం జరిగింది. ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసే ఉమ్మడి అభ్యర్థి నెలవల విజయ్ శ్రీ ను గెలిపించుకున్నామని టిడిపి తోనే అన్ని గ్రామాలలో అభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు, జనసేన నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, నాగరాజు, సునీల్‌రెడ్డి,వేలూరు రమణయ్య, మల్ల విజయ్, ఎం ప్రసాద్, బాలాజీ, బషీర్ పాల్గొన్నారు.

బుల్లెట్ సురేష్ రాజీనామా

విశాలాంధ్ర -చిత్తూరు : రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు బుల్లెట్ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పార్టీ ఓటమి నేపథ్యంలో తాను ఈ పదవికి రాజీనామా చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసిపి పార్టీ ఓటమిచెందినందుననైతికబాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ దర్శనంపై

చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ఎంతో పవిత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దివ్యక్షేత్రంలో అక్కడి ఆచార వ్యవహారాలను, సంప్రదాయాలను అనుసరించి దర్శనాలు చేసుకోకుండా నియమనిబంధనలకు విరుద్ధంగా ఆలయంలోనికి చొరబడి దర్శనాలు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన రెడ్డిపై మరియు అందుకు సహకరించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం. ఉమేష్ రావు డిమాండ్ చేశారు.పరిపూర్ణమైన భక్తిభావంతో, ఆధ్యాత్మిక చింతనతో, క్రమశిక్షణతో ఉండవలసిన దైవ క్షేత్రాలలో బాధ్యత కలిగిన ఒక ప్రజాప్రతినిధిగా ఉన్న మధుసూదన్ రెడ్డి బాధ్యత మరచి, సంప్రదాయాలను తుంగలో తొక్కి ఆలయ ప్రవేశం చేయడంతో బాటు, దర్శనాలు చేసుకోవడాన్ని తీవ్రంగా పరిగణించి, సంబంధిత అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉమేష్ డిమాండ్ చేశారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ఆలయంలో గత ఐదు సంవత్సరాలుగా అనేక అక్రమాలకు వంత పాడిన మాజీ ఎమ్మెల్యే మరియు అతని అనుచరుల చర్యలతో ఆలయ పవిత్రత మసకబారిందని ఉమేష్ ఆవేదన వ్యక్తం చేశారు.గడచిన ఐదు సంవత్సరాల కాలంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో నిర్వహించిన ఆర్థిక వ్యవహారాలపై అకౌంటింగ్ మరియు ఆర్థిక రంగ నిపుణుల చేత సమగ్ర విచారణ జరిపి, అక్రమాలను వెలుగులోకి తీసుకువచ్చి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గారిని ఉమేష్ విజ్ఞప్తి చేశారు.గడచిన ఐదు సంవత్సరాల కాలంలో శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో చేపట్టిన అక్రమ ఉద్యోగ నియామకాలను రద్దు చేసి, సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకొని ఆలయ ప్రతిష్ఠను కాపాడాలని ఉమేష్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ బిసి విభాగం నాయకులు బీమాల భాస్కర్ ముదిరాజ్, మునిరాజా యాదవ్, చిల్లకూరు మణి, శివ, నాగరాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసర వస్తువుల పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని త్యాగరాజా వీధిలో వెలసియున్న శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో బుధవారం రెడ్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ల సహకారంతో దివ్యాంగులకు నిత్యావసర వస్తువులు అందించారు. దాతగా డాక్టర్ రోహిణి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళా మండలి గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి నెలా క్లబ్ సభ్యుల సహకారంతో దివ్యాంగులకు చేయూత అందిస్తున్నా మన్నారు. ఈ సేవా కార్యక్రమాన్ని నిరంతరం కొనసాగిస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ల ప్రతినిదులు విష్ణువందన, జమున, అనిత, లక్ష్మి, తదితరులతో పాటు రెడ్ సంస్థ ప్రతినిదులు జానా సుదీర్ మరికొందరు పాల్గొన్నారు.

పర్యావరణపరిరక్షణ ప్రతిఒక్కరి కర్తవ్యం

విశాలాంధ్ర -చిల్లకూరు: ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా జిందాల్ పవర్ లిమిటెడ్ సింహపురి విద్యుత్ పరిశ్రమ యాజమాన్యం సూచనలతో, పరిశ్రమ అదినేత కే. శ్రీనివాసరావు, కేంద్రపర్యావరణ పరిరక్షణ సంస్థ ప్రాంతీ య సంచాలకులు చెన్నై హెచ్ డీ వరలక్ష్మి ముఖ్య అతిథిగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలను ఆంధ్రప్రదేశ్, తిరుపతి జిల్లా, గూడూరు, మండలపరి దిలోని తమ్మినపట్నం గ్రామంలో బుధవారం నిర్వహించారు. భూముల స్వభావం ఎడారిలాగ మారి కరువు ఏర్పడకుండా ఉండే విదంగా, ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని గుర్తుంచుకొని, పర్యావరణ పరిరక్షణకు తమ వంతు భాగస్వామ్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆశయం ప్రకటించారు. మన భూమి బాగుంటే మన భవిష్యత్ బాగుంటుంది అనే నినాదంతో సదస్సు ఏర్పాటు చేసారు. పరిసర గ్రామాల్లో మామిడి మొక్కలు నాటి ,పంపిణీ చేసారు. విధ్యార్థులకు వివిద పోటీలలో పాల్గొన్న వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో మన్సూరి , స్వర్ణలతరావు, విల్సన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

జాతరను తలపించిన టిడిపి కార్యాలయం

- కాబోయే మంత్రి అమర్‌కి శుభాకాంక్షలు వెల్లువ

విశాలాంధ్ర - పలమనేరు : పట్టణంలోని టిడిపి కార్యాలయం బుధవారం జాతర తలపించే రీతిలో అభిమానులు,ప్రజలు నాయకులు,అధికారులతో సందడి నెలకొంది.ఉదయం నుంచే టిడిపి అబి,మానులు,కార్యకర్తలు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి కి పుష్పగుచ్ఛాలు, బుకేలలో కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. కాబోయే మంత్రి అంటూ పలువురు నినాదాలతో హోరెత్తించారు. అమరావతిలో రేపు జరిగే పార్టీ సమావేశంలో అధ్యక్షులు చంద్రబా బునాయుదును,లోకేష్ ను కలవనున్ననట్లు తెలియజేశారు.

ఎమ్మెల్యే సునీల్ కుమార్, హరిశ్చంద్రారెడ్డిలను కలసిన తిలక్ నగర్ నాయకులు

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు ఎమ్మెల్యేగా రెండవసారి గెలుపొందిన పాశం సునీల్ కుమార్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కనుమూరు హరిశ్చంద్ర రెడ్డిలను తిలక్ నగర్ శ్రేయోభిలాషులు బుధవారం మర్యాదపూర్వకంగా కలసి సత్కరించారు. సునీల్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు తిలక్ నగర్ అభివృద్ధి కి, సమస్యల పరిష్కారానికి సహకరిం చాలని ఎమ్మెల్యే సునీల్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి హరిశ్చంద్రా రెడ్డిలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యు లు ఉడతా శరత్ యాదవ్, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ షేక్. గౌస్ భాష, ముంగర శ్రీధర్ నాయుడు, మునీంద్ర, మహేంద్ర నాయుడు పాల్గొన్నారు.

న్యాయపరమైన ప్రజాపాలనందిస్తాం

- ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సులూరుపేట లోని గంగా ప్రసాద్ నివాసం నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సూళ్లూరుపేట నియోజకవర్గం శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజకవర్గానికి న్యాయపరమైన ప్రజాపాలనను అందిస్తామని తెలిపారు. త్వరలోనే తెలుగుదేశం ప్రభుత్వంలో పేద ప్రజల కోసం చంద్రబాబు నాయుడు నిర్మించి ఉన్న కిట్కో ఇల్లను లబ్ధిదారులకి అందించేందుకు కృషి చేస్తానన్నారు. అలాగే శ్రీ సిటీ లో ఉన్న కంపెనీలలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ప్రయత్నిస్తామన్నారు. సులూరుపేట లో ప్రధానంగా ఉన్న సమస్య త్రాగునీరు దాన్ని కూడా త్వరలో సమస్య తీర్చేందుకు కృషి చేస్తామన్నారు. తన తండ్రి నెలవల సుబ్రహ్మణ్యం గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగా పదవులు చేపట్టి ఉన్నారని ఆయన సలహాలు తీసుకుంటూ వీరితోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపార్టీ గంగ ప్రసాద్ సలహాలు తీసుకుంటూ సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుతున్న అని తెలిపారు. తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించిన నారా చంద్రబాబునాయుడు కి, నారా లోకేష్ కి, వాకాటీ నారాయణరెడ్డి కి, కొండేపాటీ గంగ ప్రసాద్ కి తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తన విజయం కోసం అహర్నిశలు కృషిచేసిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పెద్దలకు పేరుపేరునా అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి కానీ విని ఎరుగని రీతిలో అత్యధిక మెజార్టీ రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ విజయానికి కృషిచేసిన కార్యకర్తలకు, జనసేన, బిజెపి కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం సహకారంతో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కొండేపాటి గంగా ప్రసాద్ మాట్లాడుతూ విజయ శ్రీ విజయం ఎంతోమంది కార్యకర్తల కృషి ఫలితం అని అన్నారు. విజయం సాధించాము అంటే మనకు బాధ్యత పెరిగింది అని సులూరుపేట నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన తెలిపారు. సత్యవేడు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన కోనేటి ఆదిమూలం కు, వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన కురుగొండ రామకృష్ణ కు, గూడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాధించిన పాశం సునీల్ కు ఈ సందర్భంగా ఆయన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. తెలుగుదేశం పార్టీ విజయం కోసం కృషిచేసిన ఇసనాక శ్రీవాణిని ఆయన అభినందించారు. కోటపోలూరు, మన్యంతేరి, చుట్టుపక్కల గ్రామాలలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ ఓట్లు రావడానికి శ్రీవాణి ప్రధాన కారణమన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు లాయర్ సుధాకర్ రెడ్డి, ఆకుతోట రమేష్, కేజీ, కిషోర్ శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి ఓటమిపై గుండెపోటుతో మృతి

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో వైయస్సార్ పార్టీ ఘోర పరాజయం కావడంతో మండలంలోని కమతంపల్లి గ్రామానికి చెందిన దూల చిన్న రెడ్డప్ప టీవీ చూస్తూ తీవ్రమనస్థాపం చెంది గుండెపోటుతో కుప్పకూలడం జరిగింది వైయస్సార్ పార్టీ వైస్ ఎంపీపీరమణ ఆయన మృతికి నివాళులర్పిస్తూ పార్టీ గెలుపు కోసం పనిచేసే ఒక నాయకున్ని కోల్పోవడం చాలా బాధగా ఉందన్నారు ఆయన లేని లోటు పార్టీకి తీర్చలేనిది అన్నారు.

అనుమానాస్పదంగా వివాహిత మృతి

విశాలాంధ్ర - పుంగనూరు: అనుమానాస్పదంగా వివాహిత మృతి చెందిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి వంజాని మండలం పోలేపల్లె గ్రామానికి చెందిన నర్సింహులు కుమార్తె బి త్రివేణిని వుంగునూరు మండలం నిక్కుంది గ్రామానికి చెందిన నరేష్ కు ఆరు నెలల క్రితం ఇచ్చి వివాహం చేయడం జరిగిందన్నారు వివాహమైనప్పటి నుండి నరేష్ తన కుమార్తె త్రివేణిని వేధించడం జరిగిందని అయినను సర్ది చెప్పి మా కుమార్తెను అత్తగారింట్లో గత రెండు రోజులు కిందట వదిలి జరిగిందన్నారు మరుసటిరోజే సాయంత్రం నా బిడ్డ ఉరేసుకుని చనిపోయినట్లు సమాచారం అందింది అన్నారు నా బిడ్డ చనిపోయే ప్రసక్తే లేదని భర్త నరేష్ ఈ ఘాతుకానికి పాల్పడి నా బిడ్డను చంపి అక్కడ వేలాడతీయడం జరిగిందన్నారు దీనిపై కేసు నమోదు చేసి మాకు న్యాయం చేయాలని కోరడం జరిగింది పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్త అనంతరం పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

జనసేన గెలుపుపై సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 21 స్థానాల్లో పోటీ చేసిన జనసేన పార్టీ 21 స్థానాల్లో గెలుపొందడంతోపాటు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిఠాపురంలో 80 వేల పైచిలుకు మెజార్టీ ఓట్లతో గెలుపొందడంతో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల రమణ మండల పార్టీ అధ్యక్షులు విరుపాక్షి పట్టణ అధ్యక్షులు నరేష్ రాయల్ ఆధ్వర్యంలో జనసైనికులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి టపాసులు పేల్చి స్వీట్లు పంచుకుని ఘనంగా సంబరాలు జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా పగడాల రమణ మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిపై రాష్ట్ర ప్రజలు అభిమానం చూపించడం చాలా సంతోషంగా ఉందన్నారు మాపై మా పార్టీపై చూపించిన అభిమానాన్ని వమ్ము చేయకుండా ప్రజలకు సేవా అందించడం మా ప్రధాన లక్ష్యం అని ఆ దిశగా మా నాయకులు పవన్ కళ్యాణ్ ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు ఎన్డీఏ కూటమి తరపున గెలిచిన అందరి శాసనసభ్యులకు పార్లమెంట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నా మన్నారు ఈ కార్యక్రమంలో జనసైనికులు హరినాయక్ బాలాజీ నాయక్ బొడ్డు శ్రీనివాసులు చైతన్య రాయల్ తదితరులు పాల్గొన్నారు.

యస్వీయూలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర-తిరుపతి : జూన్ 5వ తేదీ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎస్వీ యూనివర్సిటీ క్యాంపస్ లోని ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో రోటరీ క్లబ్ వారి భాగస్వామ్యంతో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. భావితరాల భవిష్యత్తు కోసం, ఆరోగ్యం కోసం, మొక్కలు నాటు కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్ వి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య శ్రీకాంత్ రెడ్డి అన్నారు.ఇంజనీరింగ్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఆచార్య సత్యనారాయణ ,ఆచార్య వరదరాజన్ ,రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ సోమ రవికుమార్ ,రోటరీ క్లబ్ సభ్యులు మట్టా పురుషోత్తం రెడ్డి, కె.వి చలపతి ,జి రాజేష్ కుమార్ ,హేమచంద్ర ,జయరాం ప్రసాద్ ,డాక్టర్ కిషోర్ ,దామోదర గుప్తా , మున్సిపల్ ఆఫీస్ సూపర్వైజర్ రవి ,సిటిజెన్స్ ఫోరం కన్వీనర్ భాస్కర్ , ఈషా సంస్థ సేవ్ ది సాయిల్ సభ్యులు పాల్గొన్నారు.

టిడిపి పార్టీ గెలుపుపై సంబరాలు

విశాలాంధ్ర - పుంగనూరు: రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ 135 స్థానాల్లో విజయం సాధించడంతో పుంగనూరు పట్టణ మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ నందు భాను సంచులు పేల్చి భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకుని సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు మాధవరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీ ప్రభుత్వం చేసిన దుర్మార్గాలు దౌర్జన్యాలు అక్రమ కేసుల వలన ఎంతోమంది టిడిపి కార్యకర్తలు సామాన్య ప్రజలు బలైపోవడం జరిగిందని ప్రభుత్వ తీరును విమర్శించిన వారిని కూడా ఇబ్బంది పెట్టిన ప్రభుత్వ వైఖరిని 2024 ఎన్నికల్లో ప్రజలు వైయస్సార్ పార్టీని చిత్తుచిత్తుగా ఓడించి ప్రతిపక్షం హోదా ఇవ్వకుండా ఓడించడం జరిగిందన్నారు ఎప్పుడు కానీ అధికారంలో ఉన్న పార్టీ విర్రవీగి ప్రజలపై దాష్టికానికి పాల్పడితే ఇలాగానే ప్రజలు బుద్ధి చెప్తారు అన్నారు ఏదేమైనా ప్రజలు టిడిపి పార్టీకి ఎన్డీఏ కూటమికి 165 స్థానాలు ఇచ్చి మద్దతు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు ఇకనైనా వైసీపీ నాయకులు అక్రమాలకు పాల్పడకుండా ప్రతిపక్ష హోదా లేకపోయినప్పటికీ ప్రతిపక్ష నాయకులుగా రాష్ట్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వానికి సలహాలు సూచనలు చేయాలి అని కోరుతున్నామన్నారు ప్రజలు మాకు ఇచ్చిన మద్దతును దృష్టిలో ఉంచుకొని మేము ప్రజలకు కావాల్సిన అన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు రాష్ట్రానికి రాజధాని ఏర్పాటు చేసి పోలవరం పూర్తిచేసి అనేక ఐటీ సంస్థలను రాష్ట్రానికి తెచ్చిపెట్టి నిరుద్యోగ యువతను ఆదుకోవడంతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించి దేశంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా మా నాయకులు నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ అలాగే ఎన్డీఏ కూటమి నాయకులు పవన్ కళ్యాణ్ పురందేశ్వరి కృషి చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సయ్యద్ సుహేల్ భాష దేశాది ప్రకాష్ కుమార్ రాజా ప్రసాద్ స్వామి చంద్ర ప్రసాద్ రామయ్య గంగాధర్ సుధాకర్ యాదవ్ సుబ్బు రమణ షామీర్ తదితరులు పాల్గొన్నారు.

సిడి కండిగ పంచాయతీ

టీడీపీకే మెజారిటీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని సిడి కండిగ పంచాయతీ పరిధిలోని సిడికండిగా, కోదండ రామాపురం, కోదండరాంపురం దళిత వాడ లో కలిపి రెండు బూతులలో టిడిపి పార్టీకి దాదా పుగా 402 ఓట్లు మెజార్టీ వచ్చిందని టిడిపి బూత్ కన్వీనర్ దాసరి గణేష్, ఏ.కుప్పారెడ్డి పేర్కొన్నారు. వారు విలేకరులతో మాట్లాడుతూ పంచాయతీ ప్రజల కు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్ విజయంపై సంతోషం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ఈనెల 9న ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. వైసిపి పార్టీకి మెజారిటీ వస్తున్న రెండు బూతులలో టిడిపికి మెజార్టీ రావడం సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఏ కుప్పారెడ్డి, గుని రెడ్డి, వరాల రెడ్డి, బాలకృష్ణారెడ్డి,చంద్రయ్య, నడిపి రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

థామస్ విజయంపై బంగారమ్మ ఆలయం వద్ద

కొబ్బరికాయలు కొట్టిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర - కార్వేటినగరం : జీడి నెల్లూరు ఎమ్మెల్యేగా డాక్టర్ థామస్ విజయం సాధించడంతో తెలుగు తమ్ముళ్లు కొబ్బరికాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ థామస్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. టిడిపికి సహకరించిన వారం దరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ డీఎల్డీఏ చైర్మన్ తిరు మలనాద్, టిడిపి సీనియర్ నాయకులు వాసుదేవ రెడ్డి, నటరాజ్, టిడిపి నాయకులు మేళం రవి యాదవ్, కే ప్రసాద్,గురువర్మ,పార్దు, పద్మనాభం, జగన్నాథం, రాము, జన సేన నాయకురాలు జ్యోతి, బిజెపి పార్టీ అధ్యక్షులురాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పింఛన్ల అగచాట్లు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ఎన్నికల కోడ్ నేపథ్యంలో నేరుగా ఇంటింటికి పంపిణీ చేసే పింఛన్లు కొందరికి బ్యాంకు ఖాతాలు మరికొందరికి పంపిణీ చేయడంతో బ్యాంకుల వద్ద లబ్ధిదారులు నిరీక్షించాల్సి వస్తున్నది.మండలం కేంద్రంలో ఉన్న భారతీయ స్టేట్ బ్యాంక్, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ల వద్ద బుధవారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, ప్రభుత్వం అందించే పింఛన్లకు అగచాట్లు పడుతున్నారు. వాయిస్ మీరు నా వృద్ధులకు నేరుగా ఇంటి వద్దకే పంపిణీ చేయమని ఎన్నికల సంఘం సూచించినా ప్రభుత్వం వారు బ్యాంకు అకౌంట్ లో లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులు వేయడంతో బ్యాంకుల వద్ద గంటల తరబడి వృద్ధులు నిరీక్షించాల్సి వస్తున్నది. వృద్ధులకు కూడా బ్యాంకు ఖాతాలో నగదు జమ చేయడంతో అవి తీసుకునేందుకు వచ్చి తీవ్ర ఇబ్బంది పడుతున్నారు, ఎస్బిఐ బ్యాంకు రెండో అంతస్తులు ఉండడం వలన మెట్లు ఎక్కలేక వృద్ధులు వేరొక సాయం కోసం ఎదురుచూస్తున్నారు. మళ్లీ మెట్లు దిగలేక సాయం కోసం దిగాలుగా కూర్చోవలసి వస్తున్న దౌర్భాగ్యం.పింఛన్ అందక ఇబ్బందులు దివ్యాంగులు, వితంతువులు పింఛన్ అందక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇళ్ల వద్ద పింఛన్ అందించకుండా బ్యాంకుల్లో వేయడంలో బ్యాంకుల వద్ద పడిగాపులు కాయాల్సి వచ్చింది. పలు గ్రామాల్లో బ్యాంకులు లేకపోవడంతో సుమారు కిలో మీటర్ల దూరంలో ఉన్న బ్యాంకుల వద్దకు వెళ్లేందుకు పింఛన్‌దారులు ఇక్కట్లు పడ్డారు. వృద్ధులు కొంతమంది ఆటో పెట్టుకొని వచ్చారు,కొందరు పింఛన్ దారుల బ్యాంక్ ఖాతాలకు ఆధార్‌లింక్ కాకపోవడంతో చాలా మంది పింఛన్ రాక ఉసూరు మంటూ వెనుతిరిగారు. మరి కొంతమంది ఖాతాదారులకు వారి ఖాతాలు ఉపయోగంలో లేకపోవడంతో, వారికి వచ్చిన పింఛన్ ఏమై ందని ఆందోళన చెందుతున్నారు. కొత్త ప్రభుత్వం కొత్త విధానంతో వీరికి అందరికీ పింఛన్లు అందించనున్నారు. సప్తగిరి గ్రామీణ బ్యాం కువారిసిబ్బందితోపింఛన్అందించడానికిసౌకర్యాలుకల్పించారు.

స్థానికుడు దే గెలుపు... టిడిపి సంబరాలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జరిగిన ఎన్నికల లెక్కింపులలో హెూరాహెూరీగా తెలుగుదేశం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బల నిరూపణలతో ఎట్టకేలకు స్థానికుడిని గెలిపించిన మండల ప్రజలకు ధన్యవాదములు అంటూ మండల పార్టీ అధ్యక్షుడు మామిళ్ళపల్లి సుధాకర్ నాయుడు హర్షం వ్యక్తం చేశారు. బుధవారం టిడిపి నాయకులు మండల పార్టీ కార్యాలయంలో సమావేశమై రాష్ట్ర ముఖ్యమంత్రిగా జాతీయ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఫలితాలలో వెలువడిన ఎన్నికల గెలుపు పై ఎన్డీఏ కూటమి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు చేసుకున్నారు సత్యవేడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కోనేటి ఆదిమూలం 3315 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. మండలంలో సుమారు 950 ఓట్లు ఆధిక్యం సాధించారు. సత్యవేడు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నూకతోట రాజేష్ కు 81311 ఓట్లు పోలయ్యాయి, కూటమి అభ్యర్థి ఆదిమూలం కు 84626 ఓట్లు పొలయ్యాయి, కూటమీ అభ్యర్థి కి 3315 మెజారిటీ వచ్చింది. బి.ఎన్. కండ్రిగ మండల 35 పోలింగ్ కేంద్రాలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి సుమారు 950 ఓట్లు మెజారిటీ వచ్చింది. 35 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నో ఓడుదుడుకుల మధ్య తెలుగుదేశం పార్టీ అభ్యర్థిని గెలిపించడంలో కార్యకర్తలు నాయకులు పార్టీ అభిమానులు ఎంతో కృషి చేశారన్నారు వారి కృషికి ఈ ఫలితం హర్షం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి పాలనలో ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. మండలంలో పార్లపల్లి గ్రామం పంచాయతీలో తెలుగుదేశం నాయకుడు దాము రెడ్డి పార్టీ కార్యకర్తలు నాయకులతో కేక్ కట్ చేసి గుడిలో పూజలు నిర్వహించి ముక్కుబొళ్ళు తీర్చుకున్నారు, సంబరాలలో మునిగి తేలారు. మండల కేంద్ర సమావేశంలో ఉమ్మడి జిల్లా గ్రంథాల మాజీ చైర్మన్ కన్నయ్య నాయుడు, సముద్రాల సుధాకర్ నాయుడు,రాష్ట్ర మాజీ మేదర సంఘం కార్పొరేషన్ చైర్మన్ సుందరయ్య , రైతు సంఘం నాయకుడు భాస్కర్ యాదవ్, మధు నాయుడు,సత్యవేడు నియోజకవర్గం నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు ఏడాం వెంకటాచలం, శేషయ్య, చింతపూడి పెంచలయ్య, నీర్పా కోట నరసింహ యాదవ్, శ్రీనివాసులు మాదిగ, మునిరాజా, నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మల్లి శెట్టికి నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికామ్ ఎంప్లాయిస్ యూనియన్ తిరుపతి ఘననివాళి

విశాలాంధ్ర-తిరుపతి : కామ్రేడ్ మల్లి శెట్టి జనార్ధన్ రావు గారు నిన్న సాయంత్రం అనగా 4 జూన్ 2024న సాయంత్రం ఐదు గంటలకి విజయవాడ నందు గల వారి స్వగృహం నందు మరణించారు వీరు తెలంగాణ ఆంధ్ర రాష్ట్రం విడి పోక ముందే లైన్ స్టాఫ్ మరియు గ్రూప్ డి రాష్ట్ర కార్యదర్శిగా అనేక సంవత్సరముల పనిచేశారు గత నాలుగు సంవత్సరముల ఆరోగ్యం సరిలేక ఇంటి వద్దనే నిన్న సాయంత్రం ఐదు గంటలకు కన్నుమూశారని తెలిసిన వెంటనే తిరుపతి నందు ఉద్యోగస్తులు దిగ్భ్రాంతి గురైనారు ఈరోజు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికామ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆఫీసు నందు వారి ఫోటోకు మాలవేసి ఘన నివాళి అర్పించడం జరిగినది. ఈ కార్యక్రమమునకు ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతి జిల్లా కర్లపూడి గోవిందస్వామి హాజరై నివాళులర్పించడం జరిగినది వారు మాట్లాడుతూ జనార్దన్ రావు రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నప్పుడు ఏ ఒక్క ఆఫీసర్ కూడా అతని మాటను జవదాటకుండా ఆర్డర్స్ లేకపోయినా ఆయన మాటనే ఆదర్శంగా గుర్తించి స్టాఫ్ కి న్యాయం చేయడం జరిగినది జనార్దన్ , రావు పోస్టల్ అండ్ టెలిగ్రాఫ్స్ యూనియన్ కంబైన్డ్ గా ఉన్నప్పుడే అనేక కార్యక్రమాలకు పాల్గొన్న వ్యక్తి కామ్రేడ్ జనార్దన్ రావు వీరు సిపిఐ బిఎస్ఎన్ఎల్ శాఖలో సబ్ కమిటీ లో కూడా పనిచేశారు వీరి సేవలు మరువలేనిది వీరులేని లోటు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ కు తీరని లోటుని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమం నకు నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ టెలికం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ధనంజయుడు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గుర్రప్ప ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ కామ్రేడ్ రఘుపతి నాయుడు ఇంకను 30 మంది కామ్రేడ్లు మరియు ఉద్యోగ విరమణ చేసిన నాయకులు పాల్గొనడం జరిగింది.

రాష్ట్రంలో రాజకీయ సునామి వచ్చింది

శాంతియుత పాలనకు వైసీపీ సహకరించాలి : వేనాటి సతీష్ రెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : రాష్ట్ర ప్రజలు ఐదేళ్ల పాటు రాక్షస పాలనలో ఉన్నారని ఇప్పుడు రాజకీయ సునామీలో రాక్షస పాలన కొట్టుకు పోయిందని తిరుపతి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వేనాటి సతీష్ రెడ్డి విమర్శిచారు ,బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి అభ్యర్థి నెలవల విజయశ్రీ విజయం సందర్భముగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశం లో సతీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజ కవర్గం లో ఉన్న డ్రగ్స్ మాఫియాను తరిమి కొట్టడం లక్ష్యంగా పనిచేస్తామని ,శాంతియుత పాలనకు వైసీపీ సహకరించాలని విజయశ్రీ విజయం కోసం కృషిచేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు, అనంతరం కార్యకర్తలు వేనాడు సతీష్ రెడ్డినీ శాలవా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. కార్యకర్తలకు అండగా నిలబడతానని తెలిపారు. వేనాటి కుటుంబం అంటే తెలుగుదేశం అని, తెలుగుదేశం అంటే వేనాటి కుటుంబం ని తెలిపారు. ఈ సమావేశం లో తిరుపతి పార్లమెంట్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చిట్టేటి పెరుమాళ్ కూడా పాల్గొన్నారు.

నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డికి ఘనసన్మానం

విశాలాంధ్ర - పుంగనూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పీలేరు నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసిన నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జూన్ 4న జరిగిన ఓట్ల లెక్కింపు లో సమీప ప్రత్యర్థి చింతల రామచంద్రారెడ్డి పై 25 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో పుంగనూరు నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి సోమల సురేష్ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఆసూరి బాలాజీ రాయల్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కార్యకర్తలు బుధవారం రోజు పీలేరుకు వెళ్లి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డికి భారీ గజమాల వేసి సాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది అదేవిధంగా ఆయనకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపి రాబోయే రోజుల్లో ఆ దేవదేవుని ఆశీస్సులతో మరింత ఉన్నత పదవులు పొందాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సి వి శ్రీనివాసులు చిన్న రాయల్ సివిరెడ్డి రాయల్ శశిధర్ సోమల సద్దాం రమేష్ అల్తాఫ్ నూరుల్లా గంగిరెడ్డి అజీజ్ నాగరాజా తదితరులు పాల్గొన్నారు.

టీడీఆర్ బాండ్లు చేరని వారికి

న్యాయం చేస్తాం :కాపునాడు

విశాలాంధ్ర-తిరుపతి : తిరుపతి లో వేసిన మాస్టర్ ప్లాన్ రోడ్డు లకు స్థలం కోల్పోయిన వారికి టిడిఆర్ బాండ్లు అందరి పక్షంలో తాము న్యాయం చేస్తామని కాపునాడు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు సరితా నాగరాజ్ తెలియజేశారు. తిరుపతి ప్రెస్క్లబ్లో బుధ వారం మీడియా ముందు కాపు నాయకులు కృష్ణయ్య , శ్రీనివాసులు , సింగంశెట్టి సుబ్బరామయ్య , తదితరులతో కలసి సరితా నాగరాజు మాట్లాడుతూ .... రాష్ట్రంలో కాపు ,బలిజ , ఒంటరి తదితర అన్ని బలిజ కులాల వారి మద్దతుతో ఉమ్మడి కూటమి ప్రభుత్వంపాలనలోకొచ్చిందనికొనియాడారు. గత టిడిపి హయాంలో... విదేశీ విద్య , స్వయం ఉపాధి ఇచ్చి కాపుల ను ఆదుకుంటూ.. కాపు భవన్ ల నిర్మాణానికి తెలుగుదేశం పార్టీ సహకరించిందని కొనియాడారు. ముద్రగడ పద్మనాభం కాపులలో పుట్టి రెడ్డి కులానికి కొమ్ముకాశాడని దుయ్యబట్టారు. తమ జనసే నాని పవన్ కళ్యాణ్ ను అవమానించిన ముద్రగడ గాడిదని పేరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించాలి

- డా.సుబ్రమణ్య (ఎం.ఎస్)

విశాలాంధ్ర - కుప్పం : ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని పి.ఈ.ఎస్ వైద్య కళాశా, పి.ఈ.ఎస్ నర్సింగ్ కళాశాల లో పర్యావరణ రక్షణ అవగాహన తో పాటు స్థిరత్వాన్ని పెంపొందించడానికి అనేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది పర్యావరణ పరి రక్షణకు సంస్థల నిబద్ధతకు ప్రతీకగా మొక్కలు నాటే కార్యక్రమంలో ఉత్సాహంగా సిబ్బంది, విద్యార్థిణీ విద్యార్థులు పాల్గొన్నారు. పచ్చదనం మరియు జీవవైవిధ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో క్యాంపస్ ఆవరణం లో అనేక దేశీయ చెట్లను నాటారు. చెట్ల పెంపకంతో పాటు, ఆరోగ్యకరమైన వాతావరణం కోసం పరిశుభ్రత మరియు పరిశుభ్రత యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ క్యాంపస్ క్లీన్-అప్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డీన్, ప్రిన్సిపాల్ డా. హెచ్.ఆర్. కృష్ణారావు ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, అధ్యాపకులు మరియు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నందుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం లో మెడికల్ సూపరింటెండెంట్

డాక్టర్ సుబ్రమణ్య , ప్రిన్సిపల్ డా.అభిరామి, ఫ్యాకల్టీ సభ్యులు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్లు పాల్గొన్నారు.

రాక్షస పాలన పోయింది... రామరాజ్యం వచ్చింది

కూటమి గెలుపుతో శ్రీవారి మెట్టు వద్ద మొక్కులు తెచ్చుకున్న మహిళలు

విశాలాంధ్ర - చంద్రగిరి: రాష్ట్రంలో రాక్షస పాలన పోయి రామరాజ్యం వచ్చిందని తాము కోరిన కోర్కెలు తీర్చిన శ్రీవారికి మొక్కుబడిగా శ్రీవారి మెట్టు వద్ద తెలుగుదేశం పార్టీకి చెందిన మహిళలు కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు. తాము కోరుకున్నట్టుగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని చంద్రగిరి నియోజకవర్గంలో పులివర్తి నాని ఎమ్మెల్యే, చిత్తూరు పార్లమెంటు సభ్యులు గా దగ్గుమల్ల ప్రసాదరావు విజయం సాధించాలని కోరిన కోర్కెలు తీరటంతో శ్రీవారి పాదాలు చెంత శ్రీవారి మెట్టు వద్ద మొక్కులు తీర్చుకున్నట్లు తెలిపారు. అలాగే అక్క గార్ల కాలనీ లోగల వినాయక స్వామి ఆలయంలో మహిళలతో కలిసి పెద్ద ఎత్తున యువత భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. రాక్షస పాలనలో ఐదు సంవత్సరాలు మహిళలకు భద్రత లేకుండా పోయిందని పాలన పక్కన పెట్టి ప్రతిపక్ష నాయకులను అతి క్రూరంగా హింసించటమే పనిగా పెట్టుకున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర ఓటర్లు కసిగా తమ ఓట్లతో తీర్పునిచ్చారని మహిళలు అన్నారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వచ్చునా అని ఎదురుచూస్తున్న రాష్ట్ర ప్రజలు కేంద్రంలో ఎన్డీఏ కూటమిని ని ఆదరిస్తూ రాష్ట్రంలో 175 స్థానాలకు గాను 164 స్థానాలులో విజయాన్ని అందించి తెలుగుదేశం పార్టీ కూటమి క్లీన్ స్వీప్ చేసినట్లు తెలిపారు. జగన్ అరాచక పాలనకు జనం చెంపపెట్టు కొట్టారని ఐదేళ్ల అరాచక పాలనకు ఓటుతో ఫ్యాన్ రెక్కలు ముక్కలు ముక్కలు చేసినట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో టిడిపి కూటమి అసాధారణ విజయం చరిత్రలో కని విని ఎరుగని స్థాయిలో కూటమి అభ్యర్థులకు భారీ మెజారిటీ రావడం జరిగిందన్నారు. తమ నాయకుడు నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సెక్స్ పథకాలు సూపర్ హిట్ అయింది అన్నారు. విధ్వంసం దాడులు దౌర్జన్యాలు దోపిడీతో నవ్యాంధ్రను భ్రష్టు పట్టించిన వైసీపీని శుభ్రంగా ఊడ్చి ఓ మూలక పడేయటం తమకు సంతోషదాయకంగా ఉందన్నారు. ఓటమి తర్వాత జగన్ మాట్లాడుతూ రు.2.70 లక్షల కోట్లు పంచినా వారి అభిమానం ఏమైందో ఏమో ఏం జరిగిందో దేవుడికే తెలియాలంటు చేసిన కపట ప్రకటనను ప్రజలు ఎవరు విశ్వసించటం లేదన్నారు. రాష్ట్ర ప్రజల నడ్డి విరుస్తూ నిత్యావసర వస్తువులైన ఉప్పు పప్పు మొదలుకొని పెట్రోల్ డీజిలు విద్యుత్ ఛార్జీలు బస్ చార్జీలు పెంచి మద్యం ధరలు ఇష్టానుసారం పెంచి వచ్చిన డబ్బులే ప్రజలకు పంచి పెట్టారే తప్ప రాష్ట్రాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రజలు ఎవరు అమాయకులు కాదని తాము పన్నుల రూపేణా చెల్లించిన డబ్బుల్ని తిరిగి వారికి చెల్లించి ఏదో సంక్షేమ పథకాలు గొప్పగా అమలు చేసినట్టు ప్రకటించుకోవడం ప్రజలు గమనించి చక్కటి తీర్పునిచ్చారన్నారు. విజన్ గల తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి పథంలో నడిపిస్తారన్న విశ్వాసం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆక్కగార్ల కాలనీ మహిళలు సుబ్బమ్మ నవనీతమ్మ వరలక్ష్మి ధనమ్మ సుమతి నాయుడమ్మ అశ్విని రేణుక జనసేన పార్టీ వీర మహిళలు పాల్గొన్నారు.

సత్యవేడులో టిడిపి విజయోత్సవ సంబరాలు

- గంగమ్మకు 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కులు

విశాలాంధ్ర- సత్యవేడు: తిరుపతిలో మంగళవారం జరిగిన సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఫలితాల్లో సత్యవేడు ఎమ్మెల్యేగా టిడిపి అభ్యర్థి కోనేటి ఆదిమూలం విజయకేతనం ఎగురవేయడంతో టిడిపి శ్రేణుల విజయోత్సవ సంబరాలు అంబరాన్ని అంటాయి.ఇందులో భాగంగా బుధవారం సత్యవేడు పట్టణం గాంధీ రోడ్డు గంగమిట్ట వద్ద పలువురు పార్టీ శ్రేణులు గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు.ఈ నేపథ్యంలో ముదిరాజ్ సేవా సంఘం మండల అధ్యక్షుడు మురళి(చికెన్ చిన్న) ఆధ్వర్యంలో బలిజ సంఘం నాయకులు బాల మురళీకృష్ణ, నరసరాజు అగ్రహారం సర్పంచ్ బాలాజీ, లక్ష్మీనారాయణ, గురు,గణేష్,మనీ,తులసి తదితరుల సమక్షంలో గంగమ్మకు 1001 కొబ్బరికాయలు కొట్టి మొక్కలు తీర్చుకున్నారు.కోనేటి ఆదిమూలం గెలుపును పురస్కరించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సేవా సంఘం మండలఅధ్యక్షులు మురళి మాట్లాడుతూ గతంలో ఐదేళ్లలో జరిగిన అభివృద్ధి శూన్యమన్నారు.దెబ్బతిన్న రోడ్లను కూడా తట్ట మట్టి పోసి పూడ్చలేని స్థితి వచ్చిందన్నారు.దీన్ని దృష్టిలో ఉంచుకొని ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన తీర్పు చెంపపెట్టు లాంటిది అన్నారు.

కిలివేటి కొంపముంచిన క్రాస్ ఓటింగ్

విశాలాంధ్ర- నాయుడుపేట : సూళ్లూరుపేట నియోజకవర్గంనందు తిరుగులేని నేతగా దశాబ్దంకాలం చక్రం తిప్పిన కిలివేటి సంజీవయ్య, రాజకీయ భవిష్యత్తును క్రాస్ ఓటింగ్ అతలాకుతలం చేసిందా? ఎన్నికల ఫలితాల సరళి పరిశీలిస్తే అవుననే చెప్పక తప్పదు.తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో తిరుపతి ,సత్యవేడు, శ్రీకాళహస్తి, వెంకటగిరి, గూడూరు, సూళ్లూరుపేట,సర్వేపల్లి నియోజకవర్గాలు ఉన్న విషయం తెలిసిందే. ఈఏడు నియోజకవర్గాలలో ఫ్యాన్ పత్తా లేకుండా పోయింది.విచిత్రంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంటరీ అభ్యర్థి మద్దిల.గురుమూర్తి విజయం సాధించడం పట్ల రాజకీయ తలపండిన రాజకీయవేత్తలు సైతం విస్మయం వ్యక్తంచేస్తు న్నారు.కమలం గుర్తుపై పోటీ చేసిన మాజీ ఎంపీ, మాజీ శాసనస భ్యులు వరప్రసాద్ ఓట్లవేటలో వెనుకబడి,పరాజయం పాల య్యాడు. సూళ్లూరుపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కిలివేటి సంజీవ య్య మొదటి దఫా గెలిచిన ప్పుడు అత్యంత సౌమ్యు డుగా అందరికీ కనిపించాడు. ప్రజాస మస్యలపై నిత్యంపోరా డుతూ, ఆనాడు తెలుగుదేశం పార్టీ మంత్రులతో సైతం వాదనలకు దిగిన సందర్భాలు అనేకం ఉన్నాయి.2019 సార్వత్రిక ఎన్నికలలో రెండవసారి గెలిసిన తరువాత ఆయన వ్యవహారశైలి పూర్తిగా మారిపోయిందని నియోజ కవర్గ ప్రజలు అంటున్నారు.ఫైర్ బ్రాండ్ రాజకీయాలు రాష్ట్రమంతా విస్తరించిన నేపథ్యంలో, సంజీవయ్య కూడా దానికి అతీతంగా ఏమి వ్యవహరించలేదు. సమయం,సందర్భం దొరికినప్పుడల్లా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబును,యువనేత నారా లోకేష్ ను,జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ను తన మాటలతోటాలతో ఉతికి ఆరేసే వాడు. రాష్ట్రవ్యాప్తంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి వీచిన వ్యతిరేక గాలిలో కిలివేటి కూడా ఓటమి చెందాడు.కానీ పోలింగ్ బూత్ వారి లెక్కల్లో చూస్తే, తిరుపతి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఏడు నియోజకవర్గాలలో, సూళ్లూరుపేట నియోజకవర్గం నందు ఎక్కువ క్రాసింగ్ జరిగినట్లు పార్టీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. సంజీవయ్యకు వ్యతిరేక వర్గంగా ముద్రపడిన కొందరు అగ్రస్థాయి పార్టీనేతలు మొదలుకొని, చోటా నాయకులు వరకు ఒక ఓటు గురుమూర్తికి వేసి,మరో ఓటు నెలవల విజయశ్రీ వేసినట్లు స్పష్టమైందని కిలివేటి అనుచరులు అంటున్నారు.ఏది ఏమైనా దశాబ్దకాలం పైగా నియోజకవర్గంలో కీలక నేతగా వ్యవహరించిన సంజీవయ్య రాజకీయ భవిష్యత్తు నేటి పరాజయంతో, ప్రశ్నార్థకంగా మారింది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు సిద్ధం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందించే యూనిఫామ్ దుస్తులు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భవనంలో 5వ స్టాక్ పాయింట్ వద్ద విద్యార్థులకు అందించే యూనిఫామ్ దుస్తులు సిద్ధంగా ఉన్నట్లు మండల విద్యాశాఖ అధికారులు మొదటి విద్యా శాఖ అధికారి కె.రవీంద్రనాథ్ రెండవ విద్యాశాఖ అధికారి ఆవల మునిసుబ్రహ్మణ్యం లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ దుస్తులు అందించేందుకు విద్యాశాఖ సిద్ధం చేసిందన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసేలా ప్రణాళికలు రూపొందించింది. ఇప్పటికే పాఠశాలల వారీగా విద్యార్థుల వివరాలను సేకరించి ఉన్నతాధికారులకు నివేదించామన్నారు, ఒకటవ తరగతి నుంచి పదో తరగతి బాలురులకు 1793, ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుతున్న బాలికలకు 1679, మొత్తం 3472 దుస్తులు బాల బాలికలకు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.పాఠశాలల పునఃప్రారంభం నాటికి మండలంలోని పాఠశాలలకు ఏకరూప దుస్తులను పంపిణీ పంపిణీ చేస్తామన్నారు, అధికారులు యూనిఫామ్ దుస్తులను పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 1వ,తరగతి నుంచి పదో తరగతి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు యూనిఫాం అందజేస్తామన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కే రమణయ్య, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ ఫలితాలలో బి.వి.కె విద్యాసంస్థలు విజయ దుందుభి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్ : నీట్ - 2024 ఫలితాలలో డాక్టర్స్ మెడికల్ అకాడమి విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి తమ ప్రతిభను చాటారు. ఈ సందర్భంగా తిరుపతి డాక్టర్స్ మెడికల్ అకాడమి కళశాలనందు 2024 విద్యాసంవత్సరమునకు తమ కళాశాల నుంచి 80 మంది ఎంబీబీఎస్ సీట్లు సాధించబోయే విద్యార్థులను అభినందించినట్లు కళాశాల చైర్మెన్ బి.వి.కృష్ణారెడ్డి తెలిపారు.మంచి మార్కులు స్థాపించిన విద్యార్థులు బై.పి.సి.చదివిన మా విద్యార్థులు నీట్లో 720 మార్కులకు గాను సి.సాధ్విక 661, బసవలింగ 658,కె.దినేష్ 657,పి.సాయి ధన్విత 655,కె. లహరి 642,జి.బాలాజి 637,కె. వంశీధర్ రెడ్డి 631,పి.జ్యోతివర్ధన్ రెడ్డి 618,కె.శ్రీదేవి 615,ఆర్.వజ్ర 610,కె. భవ్య శ్రీ 610,షేక్ మీరజ్ 609, బి.రోషిత 604,కె.షనితా మాధురి 600,కే.శ్రావణి 600 మార్కులు సాధించారు.550 మార్కుల పైగా 25 మంది,500 మార్కుల పైగా 50 మంది,450 మార్కుల పైగా 150 మంది, మొత్తం 80 మంది పైగా విద్యార్థులకు ఫ్రీ మెడికల్ సీట్లు సాధిస్తారని చైర్మెన్ బి.వి కృష్ణారెడ్డి తెలిపారు.ఈ విజయానికి ముఖ్యకారణం సీనియర్ అధ్యాపకబృందంచే క్లాస్ రూమ్ టీచింగ్ మరియు స్టడీఅవర్స్ నిర్వహించడం.ఈ విజయం సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకి,తల్లిదండ్రులకు కళాశాల చైర్మెన్ బి.వి. కృష్ణారెడ్డి,వైస్ చైర్మెన్ పార్టీవ్ రెడ్డి,అకడమిక్ డైరెక్టర్ కె. రహీమ్ లు విలేకరుల సమావేశంలో కృతజ్ఞతలు తెలియజేసినారు.

నాలుగు మండలాల్లోనూ టీడీపీ కూటమికే మొజార్టీ పురపాలక పరిధిలో 17,768 ఆధిక్యం

విశాలాంధ్ర-తొట్టంబేడు: శ్రీకాళహస్తి ఎన్నికల చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి 43,304 ఓట్లు మెజార్టీతో తన ప్రత్యర్థి, వైసీపీ అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డిపై విజయం సాధించిన సంగతి తెలిసిందే. నియోజకవర్గాల పునర్విభజన తరువాత ఎన్నడూ లేని విధంగా ఈ ఎన్నికల్లో శ్రీకాళహస్తి గ్రామీణం, శ్రీకాళహస్తి పట్టణం, రేణిగుంట, ఏర్పేడు, తొట్టంబేడు మండలాల్లో టీడీపీ కూటమికి మెజార్టీ వచ్చింది. శ్రీకాళహస్తి పురపాలక సంఘం పరిధిలో టీడీపీ కూటమికి 31,689 ఓట్లు రాగా... వైసీపీకి కేవలం13,921 ఓట్లు మాత్రమే వచ్చాయి. అంటే పట్టణంలో 17,768 ఓట్లు మెజార్టీ వచ్చాయి. శ్రీకాళహస్తి గ్రామీణంలో టీడీపీ కూటమికి 22,619 ఓట్లు రాగా... వైసీపీకి 15,371 ఓట్లు వచ్చాయి. శ్రీకాళహస్తి గ్రామీణంలో టీడీపీకి కూటమికి 7,248 ఓట్లు మెజార్టీ వచ్చాయి. ఇక రేణిగుంట మండలంలో ప్రతి ఎన్నికల్లో టీడీపీకి ఓట్లు తగ్గేవి. అయితే ఈ ఎన్నికల్లో టీడీపీ కూటమికి 27,045 ఓట్లు రాగా... వైసీపీకి 20,355 ఓట్లు వచ్చాయి. అంటే రేణిగుంటలో కూడా ఈ ఎన్నికల్లో 6,690 ఓట్లు మెజార్టీ వచ్చాయి. 2014, 2019 ఎన్నికల్లో ఏర్పేడులో టీడీపీ కంటే వైసీపీకి అధిక ఓట్లు వచ్చాయి. అయితే ఈ ఎన్నికల్లో ఇక్కడ టీడీపీ కూటమికి 21,352 ఓట్లు రాగా... వైసీపీకి 16,160 ఓట్లు వచ్చాయి. ఇక్కడ 5,192 ఓట్లు మెజార్టీ వచ్చాయి. ఇక తొట్టంబేడు మండలంలో ప్రతి ఎన్నికల్లో టీడీపీ ఆధిక్యం కనబరుస్తూ ఉంటుంది. ఈ ఎన్నికల్లో కూడా ఇక్కడ టీడీపీ హవా కొనసాగింది. తొట్టంబేడులో టీడీపీ కూటమికి 16,807 ఓట్లు రాగా... వైసీపీకి 11,268 ఓట్లు వచ్చాయి. ఈ మండలంలో టీడీపీ కూటమికి 5,539 ఓట్లు మెజార్టీ వచ్చాయి. ఇలా నాలుగు మండలాల్లో టీడీపీకి మెజార్టీ రావడం ఇదే మొదటి సారి అని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంట నడవడం అదృష్టం

–జడ్పీటీసీ కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి వెంట నడవడం అదృష్టంగా భావిస్తున్నట్లు శ్రీకాళహస్తి జడ్పీటీసీ టిడిపి నాయకులు కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. శ్రీకాళహస్తి ఎన్నికల చరిత్ర తిరగ రాస్తూ బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి 43,304 ఓట్లుతో గెలవడం ఆనందంగా ఉందన్నారు. సుధీర్ రెడ్డి భారీ విజయం పట్ల హర్షం వ్యక్తం చేయడంతో పాటు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేశారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి బాటలో తప్పకుండా పయనిస్తారని వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గోపాలన్నలా శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తారన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని కూడా ఆయన తెలిపారు. ఎన్నికలకు మునుపు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రకటించిన మేనిఫెస్టోను తప్పకు ండా అమలు చేస్తారన్నారు. గోపాలన్న వెంట తాను మూడు దశాబ్దాల పాటు పయనిం చానని... ఆయన పాలన ఎలా ఉండేదో బాగా తెలుసన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి గోపాలన్న చేసిన కృషి మరువలేనిదని వెంకటసుబ్బారెడ్డి పేర్కొన్నారు. అదే తరహాలో బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి శ్రీకాళహస్తిని అభివృద్ధి చేస్తారన్నారు. ప్రజలు కూడా ఇందుకు సహకరించాలని ఆయన కోరారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలవడానికి సహకరించిన ప్రజలందరికీ వెంకటసుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలియచేశారు.

మోకాళ్లపై వెళ్లి మొక్కులు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా విజయం సాధించడంతో టీడీపీ పట్టణ కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం కిషోర్ బుధవారం మోకాళ్లపై కనకాచలంపైకి వెళ్లి అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా వజ్రం కిషోర్ మాట్లాడుతూ... బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిస్తే మోకాళ్లపై కనకాచలంపైకి వచ్చి మొక్కులు తీర్చుకుంటానని మొక్కుకున్నానన్నారు. బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి గెలవడంతో మొక్కులు తీర్చుకున్నానని చెప్పారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డికి అమ్మవారి దీవెనలు అన్ని వేళలా ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీకాళహస్తి ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించానని కిషోర్ తెలిపారు.

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

విశాలాంధ్ర – చౌడేపల్లి : మొక్కలు నాటి పర్యావరణాన్ని పర్యవేక్షిద్దామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి అన్నారు బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులచే మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు ప్రకృతిని మనం కాపాడితే అదే మనల్ని రక్షిస్తుందన్నారు ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించి పర్యావరణాన్ని పరిరక్షించాలన్నారు కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మురళి ఈశ్వర్ పూర్ణిమ రాజేంద్ర శివప్రసాద్ విద్యార్థులు పాల్గొన్నారు

మొక్కలు నాటిన స్కౌట్స్ విద్యార్థులు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి: పట్టణములోని బాబు అగ్రహారం మునిసిపల్ ఉన్నత పాఠశాల, ఉన్నత పాఠశాలలో ప్రపంచ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మొక్కలు నాటారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన రోవర్స్ కార్యాలయ కమిషనర్ టి. రమేష్ బాబు మాట్లాడుతూ రోజురోజుకి పర్యావరణ పర్యావరణం కాలుష్యం పెరిగిపోతునందని, ప్రతి ఒక్క పౌరుడు విధిగా మొక్కలు నాటాలని కోరారు. జిల్లా ట్రైనింగ్ కమిషనర్ సి. సావిత్రి మాట్లాడుతూ మొక్కలు నాటడమే కాకుండా పెరిగి పెద్ద అయ్యే వరకు వాటిని పరిరక్షించాలన్నారు. ఇంకా కార్యక్రమంలో యూత్ ఛైర్మన్ ఎస్. కె. అజారుద్దీన్, గైడ్ కెప్టెన్ సులోచన దేవి తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరి చెట్టు పైనుండి పడి యువకుడు మృతి

విశాలాంధ్ర- తడ : మండల పరిధిలోని భీములవారిపాలెం పుదుకుప్పం గ్రామానికి చెందిన యువకుడు కొబ్బరి చెట్టు పై నుండి పడి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది తడ ఎస్సై నరసింహారావు సమాచారం మేరకు భీముని వారి పాలెం పుదుకుప్పం గ్రామానికి చెందిన రాజేంద్రన్ అనే యువకుడు సోమవారం కొబ్బరికాయలు కొట్టేందుకు కొబ్బరి చెట్టు ఎక్కి కొబ్బరి కాయలు కొడుతుండగా కాలు జారి కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయని దీంతో వారి కుటుంబ సభ్యులు సమీపంలోని తమిళనాడు ప్రాంతంలోని ఆరంభాక్కం వద్ద గల ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం చెన్నై స్టాంన్లీ ఆసుపత్రికి తరలించగా బుధవారం తెల్లవారుజామున మృతి చెందినట్లు మృతుడి అక్క కళ తడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు అందజేయడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

టిడిపి కంచు కోటగా సత్యవేడు

- రెండవసారి ఎమ్మెల్యేగా కోనేటి ఆదిమూలం ఎన్నిక

విశాలాంధ్ర పుత్తూరు టౌన్: నారాయణ వనం సత్యవేడు నియోజక వర్గం కోనేటి ఆదిమూలం ఎమ్మెల్యేగా రెండవసారి కోనేటి ఆదిమూలం ఎన్నికై రికార్డు సృష్టించారు. సత్యవేడు నియోజ వర్గం 2019,2024 జరిగిన ప్రతి ఎన్నిక ల్లోను ఆయనే ఇక్కడి శాసనసభ్యుడుగా ఎన్నిక కావడం విశేషం. సత్యవేడు నియోజకవర్గానికి సంబంధించి 2024 ఎన్నికల్లో ఆయన 3,749 ఓట్లు మెజార్టీతో సంచలన విజయాన్ని నమోదు చేశారు. సత్యవేడు నియోజకవర్గం నుండి వరుసగా 2019, 2024లో ఆయన సత్యవేడు నియోజవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తు న్నారు. ఈ ఏడాది జరిగిన ఎన్నికల్లో ఆయన నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించారు. కార్యకర్తలకు అండగా నిలిచి ఎప్పటికప్పుడు వారికి చేదోడు వాదోడుగా ఉండేవారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల్లో ఆదరణ లభించడంతో ఆయన ఈ రికార్డును సొంతం చేసుకున్నారు. ఎన్నికల లెక్కింపు అనంతరం సత్యవేడు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆయనకు సత్యవేడు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. ఎమ్మెల్యే గా ఎన్నికకావడం తో సత్యవేడు నియోజకవర్గ వ్యాప్తంగా సంబరాలు అంబరాన్ని అంటాయి. కాగా పోలీసులు విజ్ఞప్తి మేరకు ఊరేగింపులు నిర్వహించడం మానుకోవాలని ఎమ్మెల్యే స్వయంగా విజ్ఞప్తి చేశారు.

చంద్రబాబుకి కృతజ్ఞతలు: ఎమ్మెల్యే పులివర్తి నాని

విశాలాంధ్ర – చంద్రగిరి: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, విజనరీ నాయకుడు, నారా చంద్రబాబు నాయుడు కు చంద్రగిరి శాసనసభ్యులు పుకృతజ్ఞతలు పేర్కొన్నారు. తనపై నమ్మకంతో రెండవ సారి అవకాశం కల్పించిన నారా చంద్రబాబు నాయుడు కి, నా వెన్నుతట్టి ప్రోత్సాహించిన యువనేత నారా లోకేష్ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాపై మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నిస్వార్థంగా చంద్రగిరి ప్రజలకు సేవలందిస్తానన్నారు. నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని నా కుటుంబ సభ్యులైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, జనసేన, బిజెపి కూటమి కృషి సంతృప్తి నిచ్చిందని అన్నారు . నా చివరి శ్వాస వరకు చంద్రగిరి ప్రజలకు సేవలందిస్తానని ఎలాంటి అవినీతి, అరాచకాలకు తావులేకుండా సుపరిపాలన అందిస్తాని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల అమలుకు చిత్తశుద్ధితో పనిచేస్తానని ఎమ్మెల్యే పులివర్తి నాని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ధర్మకర్తల మండలి పదవికి రాజీనామా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితురాలు పదవికి శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ కౌన్సిలరు పుట్టు లీలావతి రాజీనామా బుధవారం రాజీనామా చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఓటమి చెంది... తెలుగుదేశం కూటమి విజయం సాధించడంతో నైతిక బాధ్యత వహిస్తూ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పుట్టు లీలావతి ఈ సందర్భంగా తెలిపారు. తన రాజీనామా లేఖను దేవదాయశాఖ కమిషనరు, ఆలయ ఈవోకు పంపానని ఆమె తెలిపారు. అధికారులు తన రాజీనామాను ఆమోదించాలని లీలావతి విజ్ఞప్తి చేశారు.

ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటండి

విశాలాంధ్ర – పలమనేరు : ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పలమనేరు ప్రకృతి కన్సీసర్ మల్లిచెట్ల దేవేంద్ర మరియు అటవీ శాఖ ఆధ్వర్యంలో పలమనేరు పట్టణంలోని గ్రంథాలయంలో పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవేంద్ర మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ సంవత్సర ములో కనీసం ఒక మొక్క నాటితే సంవత్సరానికి సుమారుగా కోటి మొక్కలు మనదేశంలో పెరుగుతాయని, కాబట్టి అందరూ మొక్కలు నాటాలని కోరారు. పలమనేరు అటవీ శాఖ రేంజ్ అధికారి శివ మాట్లాడుతూ మొక్కలు నాటే వారు అటవీశాఖను సంప్ర దించవలసిందిగా కోరారు. కార్యక్రమంలో తర్వాత పట్టణంలోమొక్కలు నాటే కార్యక్రమం జరిగినది.. ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక యుగంధర్, గిరిధర్ మూర్తి, పలమనేరు పరిరక్షణ సమితి ఉపాధ్యక్షులు సేవా రత్న సీతారామయ్య ,కార్యదర్శి నరసింహులు ,ఉపా ధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి ,సభ్యులు రెడ్డప్ప నాయు డు ,విజయ్ కుమార్, శేఖర్ ,సుబ్రహ్మణ్యం తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి తులసినాధం నాయుడు, జె టీ డి ధనంజయ, సదానంద రెడ్డి సదానంద రెడ్డి, విజయ్, నవీన్, కోర్టు సిబ్బంది మరియు అటవీశాఖ సిబ్బంది మరియు మధు, ప్రజలు పాల్గొన్నారు.

జగన్ అహంకారానికి జనం

చెంపపెట్టు

చెవిరెడ్డి నిరంకుసానికి చరమగీతం పాడిన చంద్రగిరి ప్రజలు

శివ కోటీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో రెడ్డివారిపల్లెలో సంబరాలు

విశాలాంధ్ర – చంద్రగిరి: ఆంధ్ర రాష్ట్ర ప్రజలు చాలా విజ్ఞులని జగన్ అహంకారపూరిత పాలనకు చెంపపెట్టుకొట్టి ఎన్నికల్లో క్లీన్ స్వీప్ చేశారని తెలుగుదేశం పార్టీ గ్రంథాలయ మాజీ చైర్మన్ శివ కోటీశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం పార్టీ శ్రేణులతో కలిసి ఆయన పంచాయితీ రెడ్డివారిపల్లిలో భారీ ఎత్తున బాణాసంచా పేల్చి 50 కిలోల భారీ కేక్ కట్ చేసి నాయకులు కార్యకర్తలకు పంచిపెట్టి సంబరాలు చేసుకు న్నారు. తెలుగుదేశం పార్టీ జనసేన బిజెపి కూటమితో ఆంధ్రప్రదేశ్ లోని 175 స్థానాలకు గాను 164 స్థానాలు అందించి ఫ్యాన్ రెక్కలు ముక్కలు చేసిన ప్రజలకు అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి కుల మతాల కతీతంగా రెడ్డి సామాజిక వర్గ ఓటర్లు తమ పార్టీకి మద్దతు తెలిపి విజయాన్ని అందించటం పట్ల వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. చంద్రగిరి చరిత్రలో 1994వ సంవత్సరం నారా రామ్మూర్తి నాయుడు ఎమ్మెల్యే తర్వాత 30 సంవత్సరాల అనంతరం తెలుగుదేశం పార్టీ పులివర్తి నాని అత్యధిక మెజారిటీతో గెలుపొందరన్నారు. రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా ఎన్నికైన చెవిరెడ్డి దోపిడీ దౌర్జన్యాలకు జనం తమ ఓట్లతో చెక్ పెట్టారన్నారు. ఈ పర్యాయం తమ పార్టీ నాయకులు కార్యకర్తలు అంతా పంతంతో కసిగా పనిచేసి చంద్రగిరి కోటలో తెలుగు దేశం పార్టీ జెండా ఎగరవేసి నారా చంద్ర బాబునా యుడు కి కానుకగా అందించిన ట్లు తెలిపారు. ఊహించని రీతిలో విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు తమ నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ లు సూపర్ సిక్స్ పథకాల ద్వారా అందరికీ సమన్యాయం చేస్తారని తెలిపారు. సంపదను సృష్టించి సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించే విజన్ గల నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం తమ పార్టీ కి లోక్ సభ స్పీకర్ గా ఇవ్వనున్నట్లు తెలిసిన సమాచారం ఆనందదాయకంగా వుందన్నారు. తెదేపా, నారా చంద్రబాబు నాయుడు కు అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ బాషా, నాగరాజ రాయల్, సిద్దయ్య నాయుడు, మంగాపురం భాస్కర్, మండలం రాజేంద్ర, ముని రామయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు, యువత, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

భావితరాలకు భరోసా పర్యావరణం పరిరక్షణ :డివైఈవో ప్రభాకర్ రాజు

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం సందర్భంగా పుత్తూరు డివిజన్ డివైఈవో ప్రభాకర్ రాజు హాజరై విద్యార్థులకు సందేశము ఇస్తూ, మన చుట్టూ ఉన్న గాలి, నేల, నీరు,వృక్షాలు,జంతువులు ,కొండలు మొదలైన వాటన్నిటిని కలిపి పర్యావరణం అంటారు. ప్రకృతిలో మమేకమైన ఇవన్నీ ఒకదానిపై మరొకటి ఆధారపడి ఉంటాయన్నారు. భూమిపై నివసించే ప్రతిప్రాణిలో ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారులు బి తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం, కళ్యాణపురం ప్రధానోపాధ్యాయులు ఆనంద్ బాబు, బాలికల ఉపాధ్యాయులు శోభారాణి, పుష్ప, భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ఆశీస్సులు తీసుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : సూళ్లూరుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే నెలవల విజయ శ్రీ నేడు శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు ని శ్రీకాళహస్తి పట్టణంలోని ఆయన నివాసంలో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ దంపతులను ఎస్సీవీ నాయుడు దుస్సాలువాతో సత్కరించి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే పదవికి వన్నె తెచ్చేలా సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువ నాయకులు యస్. సి. వి దిలీప్ నాయుడు, యస్. సి.వి కిరణ్ నాయుడు, ముత్యాల పార్థసారధి, నారాయణ యాదవ్, సురేష్ నాయుడు, భాస్కర్ నాయుడు, బాబు, హరి నాయుడు, బాలాజీ నాయుడు, ధనంజయులు నాయుడు, ఢిల్లీ ప్రతాప్, ప్రకాష్ నాయుడు, ప్రసాద్ నాయుడు, కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు యువకుడు మృతి

విశాలాంధ్ర - దొరవారి సత్రం : దొరవారిసత్రం మండల పరిధిలోని తొగరాముడి గ్రామ సమీపంలోని పంట పొలాల్లో పిడుగు పడి మృతి చెందిన విషయం బుధవారం వెలుగులోకి వచ్చింది. స్థానికులు వివరాలు మేరకు తొగరా మరి గిరిజన కాలనీకి చెందిన కోట్లపాటి పోలయ్య, గిరిజన కుమారుడు కోట్లపాటి చందు(17) మంగళవారం గేదెలు కాపలాకు వెళ్ళగా మంగళవారం సాయంత్రం ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు బంధువులు చందు ని ఎత్తుకుతుండగా గ్రామం సమీపంలోని పంట పొలాల్లో పిడుగు పడి చనిపోయిన విషయం గుర్తించారు.అనంతరం సమాచారాన్ని పోలీసులు తెలిపారు. విషయం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని పంచనామా నిమిత్తం సూళ్లూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు తరలించారు. పోలయ్య,గిరిజలకు ఒకే సంతానం. అయితే చందు ఇంక లేడు అనే విషయం తెలుసుకున్న గిరిజన కాలనీ కన్నీరు మునీరయ్యారు.

పర్యావరణంపై అవగాహన



విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: ప్రపంచ పర్యావరణం దినోత్సవం పురస్కరించుకుని శ్రీకాళహస్తి సబ్ జైలులో బుధవారం పర్యావరణంపై ఖైదీలకు అవగాహన కల్పించారు. జిల్లా జడ్జి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు ఈ సందర్భంగా తెలిపారు. పర్యావరణ పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అరుణ్, గరికపాటి రమేష్ బాబు, శ్రీరామ్ గుమ్మళ్ల రాజేశ్వరరావు, పీఎల్వీవి యాసిన్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

శివయ్యకు మొక్కు తీర్చుకున్న జనసేనపార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్, శ్రీకాళహస్తి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బొజ్జల సుధీర్‌రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శ్రీకళహస్తీశ్వర స్వామికి 101 టెంకాయలు కొట్టి జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి కొట్టే సాయి మొక్కు తీర్చుకున్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకొని పవన్ కళ్యాణ్, సుదీర్ రెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా కొట్టే సాయి మాట్లాడుతూ శ్రీకాళహస్తి లో ఇంతటి భారీ మెజారిటీ ఇచ్చిన నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనాలు తెలియచేసారు. అలాగే పిఠాపురంలో పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ పోటీచేసిన 21 ఎమ్మెల్యేలు, 2 ఎంపీ స్థానాల్లో కూడా భారీ మెజారిటీతో గెలుపొంది భారత దేశంలోనే 100 శాతం ఎలక్షన్ స్ట్రైక్ రేట్ తో జనసేనపార్టీ చరిత్ర సృష్టించింది అని పేర్కొన్నారు. ఇంతటి గొప్ప విజయాన్ని ఇచ్చిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిచేశారు.ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు దండి రాఘవయ్య, ఏర్పేడు మండల అధ్యక్షులు రామిశెట్టి కిరణ్, తొట్టంబేడు మండల అధ్యక్షుడు గోపి, జనసేన నాయకులు కుమార్, మాధవ మహేష్, ప్రసాద్, చిరంజీవి, ఢిల్లీబాబు, నారాయణ, రాఘవ, రాజా, గోపి, నటరాజ, చంద్ర, ముని రాజా చైతన్య, హుస్సేన యూసఫ్, సాయి, రమణయ్య, వీర మహిళ సునీత ఇతర జనసైనికులు పాల్గొన్నారు.

కుప్పం ఇంజనీరింగ్ కాలేజీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం' ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిసిఎన్ విద్య సంస్థల అధినేత బి.సి నాగరాజ్ ముఖ్య అతిథి గా పాల్గొని విద్యార్థులతో కలసి కళాశాల ఆవరణములో మొక్కలు నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం ఈరోజు అనగా జూన్ 5ని 'ప్రపంచ పర్యావరణ దినోత్సవం 'గా జరుపుకొంటామని నేటి పారిశ్రామికీకరణ యుగంలో, పర్యావరణం గురించి ఆలోచించడం చాలా ముఖ్యం, ఎందుకంటే కొన్ని దశాబ్దాలుగా చెట్ల ను విచక్షణ రహితంగా నరికివేయడం వల్ల పర్యావరణం దిగజారిపోయిందని, దీని కారణంగా ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ వ్యవస్థలో వేగంగా మార్పులు కనిపిస్తున్నాయని ప్రపంచం మొత్తం క్షీణిస్తున్న పర్యావరణ సమతుల్యత పెరుగుతున్న కాలుష్యంతో పోరాడుతోందన్నారు. ఈ కార్య క్రమములో కళాశాల వైస్ చైర్మన్ డా. సునీల్ రాజ్ గారు, కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకరబాబు, ఆర్ అండ్ డి డైరెక్టర్ డా. కోదండరామయ్య, ఎన్.ఎస్.ఎస్ విభాగం కోఆర్డినేటర్ గంగాధరన్, లైబ్రేరియన్ డా శరవణ, ప్రవీణ్ కుమార్ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సోమలలో గంగజాతర ప్రారంభం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం సోమల గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న గంగ జాతర నిర్వహించుటకు గ్రామస్తులు సన్నాహాలు చేస్తున్నారు ఈ క్రమంలో మంగళవారం 04.06 .24వ తేదీ సాయంత్రం శివాలయం వద్ద గ్రామ పెద్దలు సమక్షంలో గంగ చాటు పెట్టి పూజలు నిర్వహించి గ్రామంలో చాటింపు వేయించారు అనంతరం బుధవారం ఉదయం సాంప్రదాయంగా వస్తున్న ఆచారం ప్రకారం దున్నపోతుకు తొలి పూజకు బజారు వీధి లో ఉన్న చిన్నయ్య గారి వంశస్తుల కుటుంబాల వద్దకు డప్పులతో ను,మంగళ వాయిద్యాల నడుమ వెళ్లి పూజలు నిర్వహించారు అనంతరం సోమల గ్రామానికి చెందిన పల్లెల్లోకి వారం రోజుల వరకు దున్నపోతుకు వారం రోజులు లో బలి ఇవ్వడానికి వెళ్తున్న దున్న పోతు ప్రత్యేక పూజలు అందుకోవడం జరుగుతుంది. అనంతరం మంగళవారం ప్రత్యేకంగా అలంకరించనున్న అమ్మవారి శిరస్సు ను కుమ్మర కులస్తుల చే పూజలు నిర్వహించి శివాలయం వద్ద ప్రతిష్టించి గ్రామస్తులచే అమ్మవారు పూజలు అందుకుంటారు.బుధవారం ఉదయం బలి పోతును అమ్మవారికి బలి ఇస్తారు.సాయంత్రం వరకు భక్తులు అమ్మవారికి దర్శనం చేసుకొని తమ కోరికలు తీర్చుకొంటారు.సాయంత్రం మంగళ వాయిద్యాలు నడుమ జలాది వాశం కు తీసుకొని వెళ్లారు.అంతటితో గంగజాతర ముగుస్తుంది.

టిడిపి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌కు స్వాగతం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నగిరి నియోజకవర్గంలోని సార్వత్రిక ఎన్నికల్లో గెలుపొందిన అనంతరం పుత్తూరు, నగరి పార్టీ కార్యాలయానికి విచ్చేసిన గాలి భాను ప్రకాష్‌కు స్థానిక టీడీపీ నేతలు స్వాగతం పలికారు. దుస్సాలువలు కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ మాటాడుతూ తనను గెలిపించిన నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, ప్రజలకు రుణ పడి ఉంటానని పేర్కొన్నారు. ప్రజా సమస్యలు పరిష్కారంకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వాకాటికి, కొండేపాటి కి అభిమానులు ఘన సన్మానం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : తిరుపతి జిల్లా సూళ్లూరుపేట లోని ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ ఇంటి ఆవరణ నందు పండుగ వాతావరణం చోటుచేసుకుంది. సూళ్ళూరుపేట, వెంకటగిరి, గూడూ రు, సత్తి వేదు నాలుగు నియోజకవర్గాలు కి ఇంచార్జిగా వ్యవహరించి తనదైన శైలిలో నాలుగు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసినందుకు అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆయనకు ఘనంగా సత్కరించారు. వీరితోపాటు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వాకాటి నారాయణరెడ్డి ఉమ్మడి అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేసినందుకు ఆయన కూడా అభిమానులు శాలువా పోలమాలతో ఘనంగా సత్కరించారు.

కొత్తపట్నంలో టీడీపీ విజయోత్సవం

విశాలాంధ్ర-కోట: మండల పరిధి లోని కొత్తపట్నం పంచాయతీలో బుధవారం మండలం ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుమూరు మురళి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమి అత్యధిక పార్లమెంటు అసెంబ్లీ సీట్లు సాధించిన నేపథ్యంలో విజయోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి164 సీట్లు గెలిచి అధికారంలోకి రావడానికి కారణమైన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు కాబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి,బిజెపి పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరికి శుభాకాంక్షలు తెలియజేసారు.అలాగే గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ పాశం సునీల్ కుమార్ 20వేల పైచిలుకు మెజార్టీతో గెలిపించిన తెలుగుదేశం పార్టీ పెద్దలకు,నాయకులకు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.నాతోటి నాయకులు తిరుపతి పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఇన్నమాల అనోక్, నియోజకవర్గ అధ్యక్షులు వాటంబేటి చెంగల్ రావు,సీనయ్య,చల్ల సురేష్,కుమారి శివ కుమార్,అట్ల మురళి,ఉమ్మడి వేణు, కుమారి వెంకయ్య,దక్షాది బాబు,కుమారి వెనయ్య,నెల్లిపూడి వెంకటకృష్ణయ్యలకు గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

వైకాపా నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు..కిలివేటి సంజీవయ్య

విశాలాంధ్ర-నాయుడుపేట : నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో సూళ్లూరుపేట మాజీ శాసనసభ్యులు సంజీవయ్య నివాసంనందు మంగళవారం తమ పార్టీ ముఖ్య నేతలతో కలిసి,విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన విజయం కోసం రాత్రింబవళ్లు శ్రమించిన పార్టీ నాయకులు కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు.ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటూ, నియోజకవర్గ ప్రజల సంక్షేమం కోసం, నిరంతరం తాను శ్రమించానని తెలిపారు.ఓటమి చెందడం పట్ల,కార్యకర్తలు ఎవరు నిరాశకు లోను కావద్దని తెలిపారు.ప్రజా సమస్యలపై నూతనంగా ఏర్పడుతున్న ప్రభుత్వానికి, తమ తోడ్పాటు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు.పార్టీ బలోపేతం కొరకు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి, తాను మరింత కష్టపడి పని చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి,తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి,తంబిరెడ్డి మోహన్ రెడ్డి,మున్సిపల్‌వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పర్యావరణాన్ని పరిరక్షించుకుందామని క్రై, ప్రగతి సంస్థ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని క్రై సంస్థ సూచనల మేరకు ప్రగతి సంస్థ వారు బుధవారం శ్రీకాళహస్తి మండలం బీవీపురం, ఎర్రగుడిపాడు గ్రామాల్లో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా వారు చెప్పారు. ప్రతి ఒక్కరూ మొక్కల పెంపకం చేపట్టాలని కోరారు. ఇక వనరుల వాడకం తగ్గించడం, పునర్వినియోగం, రీసైకిల్ అంశాలను గురించి వివరించారు. పిల్లలకు చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రగతి సంస్థ సిబ్బంది ప్రభాకర్, రామచంద్ర పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్త మృతి..కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - రామకుప్పం : మండల పరిధిలోని పల్లికుప్పం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ కార్యకర్త బాటప్ప కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం పార్టీ తరపున 15 వేల రూపాయల నగదును మృతుని కుటుంబ సభ్యులకు అందజేసి మృతుని కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ యువత అధ్యక్షుడు విశ్వనాథ్ , చంద్రశేఖర్ రెడ్డి మరియు తెదేపా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల ఘన విజయంపై టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, కూటమి నేతలకు శ్రీసిటీ ఎండీ శుభాకాంక్షలు

విశాలాంధ్ర- సత్యవేడు: రాష్ట్ర అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఘన విజయం సాధించిన తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పురందేశ్వరి గార్లకుశ్రీసిటీ ఎండీ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతల నాయకత్వంపై ప్రజల విశ్వానికి ఇది ప్రతీకగా ఆయన పేర్కొన్నారు. నూతన ప్రభు త్వం చక్కని ప్రణాళికతో రాష్ట్ర పారిశ్రామికవృద్ధికి మరింత తోడ్పాటు అందిస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు.అలాగే, వరుసగా మూడవసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నబిజెపి,దాని భాగస్వామ్య పార్టీలకు ఆయన అభినందనలు తెలిపారు. దేశ ప్రజల ఆకాంక్షలు,విశ్వాసాలకు అనుగు ణంగా ఎన్డీ యే స్థిరమైన పాలనకు, నిబద్ధతకు ఇది సాక్ష్యంగా ఆయన పేర్కొన్నారు. ఎన్డీయే కూట మిలో ప్రస్తుతం టీడీపీ, జనసేన కీలక భాగస్వామ్యం వహిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో మరింత ఆర్థికాభివృద్ధికి అవకాశముందన్నారుఇక వరుసగా రెండవ పర్యాయం విజయం సాధించిన తిరుపతి ఎంపీ మద్దెల గురుమూర్తి, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు.వారి పనితీరు, ప్రజలలో చూరగొన్న విశ్వానికి ఇది నిదర్శనం అన్నారు.

ప్రేమతో కూడిన పాలన అందిస్తా

-ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి ప్రజలకు ప్రేమతో కూడిన పాలన అందిస్తానని నూతన శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి చెప్పారు. ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలసి బుధవారం జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్వీ నాగేశ్వరరావు ఈయనకు దక్షిణ గోపురం వద్ద ఆలయ సాంప్రదాయాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయం బయట బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తన విజయాన్ని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కు అంకితం ఇస్తున్నట్లు చెప్పారు. 'యువగళం' పేరుతో నారా లోకేష్ రాయలసీమలో పాదయాత్ర చేయడంతో ప్రజల్లో మంచి మార్పు వచ్చిందన్నారు. రాయలసీమలో టీడీపీ కూటమి అత్యధిక సీట్లు విజయం సాదించడానికి నారా లోకేష్ చేపట్టిన 'యువగళం' ఎంతో దోహద పడిందని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఇకపై శ్రీకాళహస్తి ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవించవచ్చన్నారు. శ్రీకాళహస్తి అభివృద్ధే ధ్యేయంగా ఇకపై మంచి పాలన అందిస్తానని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో పారదర్శక పాలన అందిచడమే తన లక్ష్యమన్నారు. స్వామి అమ్మవార్ల దర్శనం కోసం వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. ప్రతి ఒక్కరికీ సులభ దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో ప్రధాన సమస్యగా మారిన దళారీ వ్యవస్థను అంతమొందిస్తామన్నారు. ఈ విషయమై ఆలయ ఈవోతో చర్చించి తగు చర్యలు తీసకుంటామన్నారు. ఇక ముక్కంటి ఆలయ గోశాలలో గోవులు చాలా ఇబ్బందులు పడుతున్నాయని... వాటికి మెరుగైన వసతులు కల్పించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గోశాల అభివృద్ధికి తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకునే వారన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గోశాలను అభివృద్ధి చేస్తామన్నారు. ముక్కంటి ఆలయ పాలన త్వరలోనే గాడిన పెడతామన్నారు. ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈయన వెంట బొజ్జల బృందమ్మ, బొజ్జల రిషితారెడ్డి, బొజ్జల సురేష్ రెడ్డి, తులసిరాం రెడ్డి, టీడీపీ నేతలు ఉన్నారు.

జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో గెలిచిన ఎమ్మెల్యేల భేటీ

విశాలాంధ్ర - తిరుపతి : జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో గెలిచిన ఎమ్మెల్యే ల భేటీ పవన్ కళ్యాణ్ తో భేటీ కి తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సహా 20మంది ఎమ్మెల్యేల హాజరుపవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన ఆరణి శ్రీనివాసులుశ్రీవారి లడ్డూ ప్రసాదం పవన్ కళ్యాణ్ గారికి అందచేసిన ఆరణి శ్రీనివాసులుభారీ మెజారిటీతో గెలిచావ్ అంటూ ఆరణి భుజం తట్టి అభినందించిన పవన్ కళ్యాణ్ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు ను కలిసిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, ఆరణి మధన్, ఆరణి జగన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్డీఏ కూటమి నేతలకు ధన్యవాదాలు

టీడీపీ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు

– పులివర్తి నాని కుటుంబ సభ్యులు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : చంద్రగిరి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు నా నమస్కారాలు అని ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి, తనయుడు పులివర్తి వినీల్, కోడలు పులివర్తి త్రిష్య రెడ్డి లు అన్నారు. బుధవారం వారి స్వగృహంలో మీడియాతో మాట్లాడారు. మా కుటుంబంతో కంటే మీతోనే పులివర్తి నాని అత్యధిక సమయం గడిపారు..మీరు ఆయనతో దగ్గరగా ఉన్నారన్నారు. చంద్రగిరి ప్రజలు కంకణబద్దులై పులివర్తి నాని ని అఖండ మెజారిటీతో గెలిపించారన్నారు. అత్యధిక మెజారిటీతో అందించి చంద్రగిరి ప్రజలు ఆశీర్వదించారని, ఈ విషయాన్ని మా కుటుంబం ఎప్పటికీ మరచిపోదని అన్నారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తారన్న ప్రగాఢ విశ్వాసాన్ని తెలిపారు. చంద్రగిరిలో ప్రతి ఒక్కరూ సంతోషంగా ఉండేలా పులివర్తి నాని చూస్తారని, చంద్రగిరి కుటుంబ సభ్యులకు నా ప్రత్యేక ధన్యవాదాలు అని పులివర్తి సుధారెడ్డి అన్నారు. రికార్డు మెజార్టీ సాధించడంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, మహిళలు, జనసేన, బిజెపి నాయకులు ఎనలేని కృషి చేశారన్నారు. వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

వారెవ్వా ఇంత పెద్ద పుట్టగొడుగా...!

విశాలాంధ్ర చౌడేపల్లి : పుట్టగొడుగులు చూస్తేనే నోరూరుతుంది అలాంటిది అతి పెద్ద నాటి పుట్టగొడుగు పొలంలో కనిపించింది మండలంలోని కాకతీయ పంచాయతీ కరణంవారిపల్లి రాజేంద్ర పొలంలో అతిపెద్ద పుట్టగొడుగు కనిపించింది సాధారణంగా పుట్టగొడుగులు ఒక కిలో లోపు ఉంటాయి అయితే రాజేంద్ర పొలంలో కనిపించిన పుట్టగొడుగు రెండున్నర కిలోలు ఉండడంతో అందరూ పుట్టగొడును చూసేందుకు ఆసక్తి కనపరిచారు అంత పెద్ద నాటి పుట్టగొడుగులు చూసేందుకు అందరూ ఎగబడ్డారు.

శ్రీసిటీలో ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

– పరాగ సంపర్కంలో తేనెటీగల కీలక పాత్రపై ప్రత్యేక ప్రదర్శన

విశాలాంధ్ర- సత్యవేడు: పర్యావరణ హిత ప్రమాణాలతో సుస్థిర అభివృద్ధి దిశగా పయనిస్తున్న శ్రీసిటీలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్నిఘనంగా నిర్వహించారు. శ్రీసిటీ ఉద్యానవన విభాగ అధికారి మధుసూదనరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన సత్యవేడు అటవీశాఖ రేంజ్ అధికారి జి.జయప్ర సాదరావు, చెన్నైకు చెందిన ప్రముఖ ఎపికల్చరిస్ట్ ప్రొఫెసర్ విలియం జేమ్స్ స్థానిక నర్సరీ ఆవరణలో తలపెట్టిన ఉమ్మడి మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఫారెస్ట్ రేంజ్ అధికారి జయప్రసాద్ రావు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో అవగాహన పెంపొందించడంతో పాటు తగు కార్యాచరణ రూపొందించేందుకు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ చేపట్టిన హరితహిత చర్యలను అభినందిస్తూ, శ్రీసిటీ పరిశ్రమలు, చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలు దీనికి సహకరించాలని కోరారు.పర్యావరణం, పరాగ సంపర్కంలోతేనెటీగల కీలక పాత్ర గురించి ప్రొఫెసర్ విలియం జేమ్స్‌వివరించారు.తేనెటీగల నివాసాలను సంరక్షించడం, రసాయనిక వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరుల లభ్యత, స్థానిక మొక్కల జీవితాన్ని ప్రోత్సహించడం వంటి పలు పర్యావరణ అనుకూల పద్ధతులను ఆయన సూచిం చారు. ఆరోగ్యకరమైన తేనెటీగ జనాభా, సమతుల్య పర్యావరణ వ్యవస్థకుపై పద్ధతులు అత్యంత కీలకమని పేర్కొన్నారుశ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తన సందేశంలో పర్యావరణ వ్యవస్థ పునరుద్ధరణలోసవాళ్లు, ఖచ్చితమైన ప్రణాళిక ఆవశ్యకత గురించి ప్రస్తావించారు.పరాగ సంపర్క సంరక్షణ ప్రాము ఖ్యత దృష్ట్యా సీతాకోకచిలుకలు, తేనెటీగలు, ఇతర పక్షులు,కీటకాల సంరక్షణ

కోసం శ్రీసిటీలోరెండు ఎకరాలలోపరాగ సంపర్క ఉద్యానవనం (పాలినేషన్ పార్క్) ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఆయన తెలిపారు.శ్రీసిటీ ఉద్యానవన విభాగఅధికారి మధుసూదనరెడ్డి మాట్లాడుతూ శ్రీసిటీలో ఏర్పాటు చేసిన అడవులు తరహా పచ్చదనాన్ని పెంపొందించే 'మియావాకి' ప్లాంటేషన్ గురించి వివరించారు. ఇందు కోసం 10 ఎకరాలలో56 కు పైగా స్థానిక జాతులకు చెందిన 50 వేలకు పైగామొక్కలను నాటే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. శ్రీసిటీలో పర్యావరణానికి పెద్దపీట వేస్తూ 10 లక్షల మొక్కలపెంపకం లక్ష్యంగా నిరంతర మొక్కల నాటే కార్యక్రమాలనునిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఇదే తరహాలో సత్యవేడు ఫారెస్ట్ రేంజ్ పరిధిలోని కదూరు అడవి ప్రాంతంలో ఫారెస్ట్ రేంజర్ జయప్రసాదరావు మొక్కలు నాటి నీరు పోశారు.ఈ కార్యక్ర మంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారి దేవరాజులు తదితరులు ఉన్నారు.